# గ్రామ, వార్డు సచివాలయ పరీక్షలు
## మోడల్ పేపర్
### కేటగిరీ – 1 ఉద్యోగాలు

సమయం: 2 గం.30 ని. మార్కులు: 150

## పార్టు - ఎ

ప్రశ్నలు (1-2): కింది సమాచారాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

సచిన్, కునాల్, మోహిత్, అమర్, రోషన్ స్నేహితులు. వారిలో సచిన్ కునాల్ కంటే తక్కువ ఎత్తు గలవాడు, రోషన్ కంటే పొడవైనవాడు. మోహిత్ అందరికంటే పొడవైనవాడు. అమర్ కునాల్ కంటే కొంచెం తక్కువ, సచిన్ కంటే కొంచెం ఎక్కువ ఎత్తు గలవాడు.

**1.** స్నేహితులందరిలో తక్కువ ఎత్తు గలవాడు?

1) రోషన్ 2) సచిన్ 3) అమర్ 4) కునాల్

**2.** అమర్ కంటే ఎక్కువ, మోహిత్ కంటే తక్కువ ఎత్తు గలవాడు?

1) కునాల్ 2) రోషన్ 3) సచిన్ 4) చెప్పలేం

**3.** 3 గంటల 42 నిమిషాలకు గడియారంలోని రెండు ముళ్ల మధ్య కోణం ఎంత?

1) $141°$ 2) $137\frac{1}{2}°$ 3) $145°$ 4) $40°$

**4.** ఒక పాచిక రెండు స్థానాలు కింది విధంగా ఉన్నాయి. అయితే 5కు ఎదురుగా ఉండే సంఖ్య ఏది?

1) 2 2) 4

3) 3 4) 1




**5.** ఒక సంకేత భాషలో LIGHT ను LJGIT గా రాస్తే FLAMES ను ఏవిధంగా రాస్తారు?

1) GLBNET 2) FKALER 3) FMANET 4) GLBMFS

**6.** రెండు సంఖ్యల గ.సా.భా. 12, వాటి భేదం 12. అయితే ఆ సంఖ్యలేవి?

1) 66, 77 2) 70, 84 3) 94, 108 4) 84, 96

**7.** రూ. 800పై 7.5% వడ్డీరేటు చొప్పున రెండున్నర సంవత్సరాలకు అయ్యే వడ్డీ, రూ. 1200పై 5% వడ్డీరేటుతో ఎంత కాలంలో సమానమవుతుంది?

1) 3 సంవత్సరాలు 2) 2.5 సంవత్సరాలు 3) 4 సంవత్సరాలు 4) 5 సంవత్సరాలు

**8.** ఒక చతురస్ర వైశాల్యం హెక్టారులో సగం అయితే కర్ణం పొడవు ఎంత?

1) 100 మీ. 2) 1000 మీ. 3) 50 మీ. 4) 500 మీ.

**9.** ఒక వ్యక్తి $10\frac{1}{5}$ కి.మీ.లను మూడు గంటల్లో చేరుకుంటే 5 గంటల్లో ఎంత దూరం వెళ్లగలడు?

1) 25 కి.మీ. 2) 17 కి.మీ. 3) 27 కి.మీ. 4) 20 కి.మీ.

**10.** ఒక సమబాహు త్రిభుజ అంతర్వృత్త వ్యాసార్థం 5 సెం.మీ. అయితే బాహ్య వృత్త వ్యాసార్థం ఎంత?

1) $5\sqrt{2}$ సెం.మీ. 2) 10 సెం.మీ. 3) $10\sqrt{2}$ సెం.మీ. 4) 5 సెం.మీ.

ప్రశ్నలు **(11-14):** కింది బార్ పటంలో A, B విద్యాలయాల్లో పాస్ అయిన విద్యార్థుల సంఖ్యను ఇచ్చారు. ఈ పటం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**11.** 2003, 2005, 2006 సంవత్సరాల్లో B విశ్వవిద్యాలయంలో పాస్ అయిన మొత్తం విద్యార్థుల సంఖ్య?

1) 80,000 2) 60,000 3) 50,000 4) 75,000

**12.** 2007లో A విశ్వవిద్యాలయం, 2004లో B విశ్వవిద్యాలయంలో పాస్ అయిన విద్యార్థుల నిష్పత్తి?

1) 5 : 4 2) 5 : 3 3) 5 : 6 4) 3 : 5

**13.** 2007, 2008, 2009 సంవత్సరాల్లో B విశ్వవిద్యాలయంలో పాస్ అయిన విద్యార్థుల నిష్పత్తి?

1) 6 : 5 : 3 2) 6 : 3 : 5 3) 3 : 5 : 6 4) 6 : 3 : 3

**14.** 2008, 2004 సంవత్సరాల్లో రెండు విశ్వవిద్యాలయాల్లో పాస్ అయిన విద్యార్థుల మధ్య భేదం ఎంత?

1) 35,000 2) 25,000 3) 20,000 4) 30,000

**15.** 520, 430, 340, 250 లలో చిన్న సంఖ్య ఏది?

1) 520 2) 430 3) 340 4) 250

**16.** గేదెలు, బాతులు ఉన్న ఒక గుంపులో కాళ్ల సంఖ్య తలల సంఖ్యకు రెట్టింపు కంటే 24 ఎక్కువ. అయితే ఆ గుంపులో గేదెల సంఖ్య?

1) 6 2) 8 3) 10 4) 12

**17.** ఒక రైలు వరుసగా 96 మీ., 141 మీ. పొడవైన రెండు ప్లాట్‌ఫామ్‌లను వరుసగా 12, 15 సెకన్లలో దాటుతుంది. అయితే రైలు పొడవు ఎంత?

1) 64 మీ. 2) 84 మీ. 3) 54 మీ. 4) 94 మీ.

**18.** A, B, C రూ. 50,000 పెట్టుబడితో ఒక కంపెనీని ప్రారంభించారు. B పెట్టుబడి కంటే A పెట్టుబడి రూ. 4000 ఎక్కువ, C పెట్టుబడి కంటే B పెట్టుబడి రూ. 5000 ఎక్కువ. ఆ కంపెనీకి రూ. 35,000 లాభం వస్తే A వాటా ఎంత?

1) రూ. 8,400 2) రూ. 11,900 3) రూ. 13,600 4) రూ. 14,700

**19.** 8% వడ్డీరేటుతో 6 సంవత్సరాల్లో అయిన వడ్డీ అసలులో సగం అయితే అసలు ఎంత?

1) రూ. 4800 2) రూ. 6000 3) రూ. 8000 4) నిర్వచించలేం

**20.** 52 ముక్కల పేక కట్ట నుంచి రెండు ముక్కలు ఒకేసారి యాదృచ్ఛికంగా తీస్తే అవి రెండూ కింగ్స్ అయ్యే సంభావ్యత?

1) $\frac{1}{15}$ 2) $\frac{25}{57}$ 3) $\frac{35}{256}$ 4) $\frac{1}{221}$

**కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

తన సిద్ధాంత గ్రంథం 'తెలుగు వెర్బల్ బేసెస్' భద్రిరాజు కృష్ణమూర్తికి ప్రపంచ ఖ్యాతిని తెచ్చింది. కాలిఫోర్నియాలో ఎం.బి.ఎమినో శిష్యరికంలో కృష్ణమూర్తి ధ్వని, పదాంశ వాక్య శాఖల్లో లోతైన పరిశోధనలు చేశారు. 150 ఏళ్ల నాటి కాల్వెల్ రచన కంపేరిటివ్ గ్రామర్ ఆఫ్ ద్రవిడియన్ సౌత్ ఇండియన్ లాంగ్వేజెస్‌కు దీటైన ద్రవిడ భాషల తులనాత్మక అధ్యయన గ్రంథాన్ని కృష్ణమూర్తి వెలువరించారు. ఆయన సుమారు ముప్పై గ్రంథాలను రచించి, సంపాదకత్వం వహించారు. వారి లేఖిని నుంచి వందకు పైగా భాషా వ్యాసాలు వెలువడ్డాయి. వయోజన విద్యా వ్యాప్తి కోసం రూపొందించిన జనవాచకం, తేలిక తెలుగు వాచకం విశిష్ట రచనలు. తెలుగు మాతృభాష కానివారు ఇంగ్లిషు ద్వారా తెలుగు నేర్చుకునేందుకు 'ఎ బేసిక్ కోర్స్ ఇన్ మోడ్రన్ తెలుగు' గ్రంథాన్ని పి. శివానంద శర్మతో కలిసి రచించారు.

**21.** కాలిఫోర్నియాలో కృష్ణమూర్తి గురువు ఎవరు?

1) కాల్డ్‌వెల్ 2) ఎం.బి.ఎమినో 3) గిల్‌బర్ట్ 4) జె.ఎ.ఏట్స్

**22.** కంపేరిటివ్ గ్రామర్ అండ్ ద్రవిడియన్ సౌత్ ఇండియన్ లాంగ్వేజెస్‌కు సమానమైన గ్రంథం?

1) మాండలిక వృత్తి పదకోశాలు 2) తెలుగు వెర్బల్ బేసెస్

3) ద్రావిడ భాషల తులనాత్మక అధ్యయనం 4) లాంగ్వేజ్, ఎడ్యుకేషన్ అండ్ సొసైటీ

**23.** భద్రిరాజు కృష్ణమూర్తి పి. శివానంద శర్మతో కలిసి రచించినది?

1) జనవాచకం 2) ఎ బేసిక్ కోర్స్ ఇన్ మోడ్రన్ తెలుగు

3) మాండలిక వృత్తి పదకోశాలు 4) వయోజన వాచకం

**24.** భద్రిరాజు కృష్ణమూర్తి సిద్ధాంత గ్రంథం

1) ద్రవిడియన్ లాంగ్వేజెస్ 2) కంపేరిటివ్ ద్రవిడియన్ లింగ్విస్టిక్స్

3) కరెంట్ పర్స్‌పెక్టివ్స్ 4) తెలుగు వెర్బల్ బేసెస్

**25.** తెలుగు మాతృభాష కానివారు ఇంగ్లిషు ద్వారా తెలుగు నేర్చుకునేందుకు ఉపకరించే గ్రంథం?

1) తెలుగు వెర్బల్ బేసిస్ 2) జనవాచకం

3) మాండలిక పదజాలం 4) ఎ బేసిక్ కోర్స్ ఇన్ మోడ్రన్ తెలుగు

**Directions (Qs. 26-30):** Here are 5 questions on logical completion of comprehension. Choose the correct option that fits the blank as the best possible answer.

**26.** Srinagar is the capital of Kashmir. There are very beautiful scenes all round. The Dal Lake is one among them. ...... We can hire one of them and voyage along the length and breadth of the lake or live in it for a week or so.

1) There are several guides to take us round.

2) There we can see a number of house boats waiting to be hired by the tourists.

3) It is difficult to count them.

4) It was dark inside and bright outside.

**27.** Polio-affected children are found everywhere in India. Recently the Government has started Polio-eradication Scheme. ...... Unless we take care to co-operate the purpose cannot be fulfilled.

1) We must help children to take the proper vaccine.

2) We must take the children to get vaccinated.

3) Children must remain without any movement.

4) We must make children exercise.

**28.** Many film-stars have recently migrated to the area of television. ....... As the viewers increase their popularity also increases. T.V serials appear to be more paying than the feature films.

1) Television gives a better chance of action.

2) There they have a greater number of viewers.

3) Television is a household affair.

4) If we do not like a TV program we can turn it off.

**29.** Man is trying to find out modern means of producing electric power. The solar panel is one of them. ....... This electricity can light lamps, turn fans or work small household appliances.

1) It is very cheap and affordable.

2) We ourselves can make one such device.

3) It converts sunlight into electricity.

4) It is easy to work and beautiful to look at.

**30.** Air-pollution is one of the gravest problems faced by city-dwellers. Foul gas liberated from heaps of waste matter is one source of pollution. ....... Recently the Government has made arrangements to measure it. If it is above the allowable limit the vehicles are prohibited from plying along the public roads.

1) Another source is the smoke emitted by vehicles.

2) Foul water in the channels is another.

3) The smell from toddy shops pollutes the air.

4) Open drainage pollutes the air.

**31.** Those shoes are very expensive, ..... they?

1) aren't 2) are 3) don't 4) do

**32.** My mother did a degree in English after ..... school.

1) left 2) leaving 3) to leave 4) has left

**33.** Would you like a ..... with your apple?

1) cheese 2) sandwich 3) bread 4) soup

**34.** I ..... I pass my driving test.

1) expect 2) wait 3) hope 4) think

**35.** Would you like ..... jam on your bread?

1) a 2) some 3) few 4) little

**36.** Find the correctly spelt word.

1) Reannaisance 2) Renaissance 3) Rennaissance 4) Renaisance

**37.** He passed himself off as a noble man.

Choose the expression that can replace the underlined part of the sentence.

1) Pretended to be 2) Was looked upon

3) Was regarded as 4) Was thought to be

www.eenadupratibha.net

**38.** This surface feels smooth.

Choose the correct passive voice of the sentence.

1) This surface is felt smooth

2) This surface is smooth when it is felt

3) This surface when felt is smooth

4)This surface is smooth as felt

**39.** Choose the correct synonym of 'voracious' .

1) tenacious 2) truthful 3) spacious 4) ravenous

**40.** Select the proper prefix to add to the word 'editor'.

1) bye 2) sub 3) joint 4) bi

**41.** మాగ్నటిక్ డిస్క్ నిల్వ సామర్థ్యం దేనిపై ఆధారపడి ఉంటుంది?

1) డిస్కు ఉపరితలంపై ఒక్కో అంగుళానికి ఉండే ట్రాకుల సంఖ్య

2) ట్రాకులపై ఒక్కో అంగుళానికి ఉండే బిట్ల సంఖ్య

3) డిస్కు ఉపరితలంపై ఉండే చుట్లు

4) పైవన్నీ

**42.** ప్రధాన మెమొరీలోని రెండు రకాలు?

1) ప్రైమరీ, సెకండరీ మెమొరీ 2) రాండమ్ అండ్ సీక్వెన్షియల్

3) ఆర్ఓఎమ్ అండ్ ఆర్ఏఎమ్ 4) పైవన్నీ

**43.** వివిధ డేటా యూనిట్లలో వేగాల వ్యత్యాసాన్ని భర్తీ చేయడానికి ఉపకరించే నిల్వ ప్రాంతం?

1) మెమొరీ 2) బఫర్ 3) ఎక్యుమలేటర్ (నిల్వ) 4) అడ్రస్

**44.** కంప్యూటర్ ఎప్పుడూ అలసిపోదు, ఎంతసేపైనా పనిచేస్తుంది. దీన్ని ఏమంటారు?

1) కచ్చితత్వం 2) విశ్వసనీయత 3) శ్రద్ధ 4) ధారాళత

**45.** ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్‌లు ఏ తరం కంప్యూటర్లకు సంబంధించినవి?

1) మొదటి తరం 2) రెండో తరం 3) మూడో తరం 4) నాలుగో తరం

**46.** సీడీ - ఆర్ఓఎం అంటే?

1) సెమీకండక్టర్ 2) మెమొరీ రిజిస్టర్ 3) మాగ్నటిక్ మెమొరీ 4) ఏదీకాదు

**47.** హైబ్రిడ్ కంప్యూటర్ ఒక...

1) డిజిటల్ కంప్యూటర్‌ను పోలి ఉంటుంది

2) అనలాగ్ కంప్యూటర్‌ను పోలి ఉంటుంది

3) డిజిటల్, అనలాగ్ కంప్యూటర్‌ను పోలి ఉంటుంది

4) ఏదీకాదు

**48.** ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సహా రాష్ట్ర మంత్రిమండలిలోని మొత్తం మంత్రుల సంఖ్య ఎంత?

1) 24 2) 25 3) 26 4) 27

**49.** 2014లో రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన సచివాలయం, అసెంబ్లీ, శాఖాధిపతుల కార్యాలయాలన్నింటినీ తెలంగాణ రాష్ట్రానికి అప్పగిస్తూ అప్పటి తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ఏ రోజున ఉత్తర్వులు జారీ చేశారు?

1) 2019 జూన్ 1 2) 2019 జూన్ 2 3) 2019 జూన్ 3 4) 2019 జూన్ 4

**50.** కిందివాటిని జతపరచండి.

| రాష్ట్రం | గవర్నర్ |
|---|---|
| a) పశ్చిమ్ బంగ | i) జగ్‌దీప్ ధంఖడ్ |
| b) త్రిపుర | ii) రమేష్ బైస్ |
| c) బిహార్ | iii) ఫాగూ చౌహాన్ |
| d) ఉత్తర్ ప్రదేశ్ | iv) ఆనందీ బెన్ పటేల్ |

1) a-i, b-ii, c-iii, d-iv 2) a-ii, b-i, c-iv, d-iii

3) a-iv, b-iii, c-ii, d-i 4) a-iii, b-ii, c-i, d-iv

**51.** 2019 జులై 20న దిల్లీలో మరణించిన కాంగ్రెస్ దిగ్గజ నేత షీలా దీక్షిత్ (81) ఎన్నిసార్లు దిల్లీ ముఖ్యమంత్రిగా పనిచేశారు?

1) 2 2) 3 3) 4 4) 5

**52.** 'పొగాకు రహిత విద్యాసంస్థలు' పేరిట కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం దేశంలోని అన్ని విద్యాసంస్థలకు ఎంత దూరం వరకు పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరపరాదు?

1) 50 గజాలు 2) 100 గజాలు 3) 150 గజాలు 4) 200 గజాలు

**53.** చందమామపై మానవుడు తొలిసారిగా పాదం మోపిన ఘటనకు 2019 జులై 21 నాటికి ఎన్నేళ్లు పూర్తయ్యాయి?

1) 30 ఏళ్లు 2) 40 ఏళ్లు 3) 50 ఏళ్లు 4) 60 ఏళ్లు

**54.** భారత క్రికెటర్లలో ఎవరు పారాచూట్ సైనిక విభాగంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో ఉన్నారు?

1) శిఖర్ ధావన్ 2) విరాట్ కోహ్లీ 3) రోహిత్ శర్మ 4) మహేంద్ర సింగ్ ధోని

**55.** బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ నివాస అనుమతిని భారత ప్రభుత్వం ఎప్పటి వరకు పొడిగించింది?

1) 2020 జులై 2) 2021 జులై 3) 2022 జులై 4) 2023 జులై

**56.** 2019-20 ఆర్థిక సంవత్సరానికి భారత ద్రవ్యోల్బణం అంచనాను ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) ఎంతగా ప్రకటించింది?

1) 4.1% 2) 4% 3) 3.9% 4) 3.8%

**57.** ఇండోనేషియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్ - 1000 టోర్నీ విజేత?

1) నొజోమి ఒకుహరా, జపాన్ 2) చెన్ యుఫీ, చైనా

3) అకానె యమగూచి, జపాన్ 4) పీవీ సింధు, ఇండియా

**58.** ధ్వని వేగం దేనిలో అత్యధికంగా ఉంటుంది?

1) గాలి 2) నీరు 3) ఉక్కు 4) రబ్బరు

**59.** విద్యుత్ హీటర్లలో వాడే తీగకు ఉండే లక్షణం?

1) అధిక నిరోధం, అల్ప ద్రవీభవన స్థానం 2) అధిక నిరోధం, అధిక ద్రవీభవన స్థానం

3) అల్ప నిరోధం, అల్ప ద్రవీభవన స్థానం 4) అల్ప నిరోధం, అధిక ద్రవీభవన స్థానం

**60.** నీరు ఏ ఉష్ణోగ్రత వద్ద మరుగుతుంది?

1) 100°F 2) 273 K 3) 273°C 4) 373 K

**61.** అగ్ని క్షిపణి ఏ రకానికి చెందినది?

1) ఉపరితలం నుంచి ఉపరితలానికి ఉపయోగించే క్షిపణి

2) ఉపరితలం నుంచి గగనతలానికి ఉపయోగించే క్షిపణి

3) గగనతలం నుంచి ఉపరితలానికి ఉపయోగించే క్షిపణి

4) గగనతలం నుంచి గగనతలానికి ఉపయోగించే క్షిపణి

**62.** భారత తొలి సూపర్ కంప్యూటర్ ఏది?

1) పద్మ 2) పరమ్ 3) యువ 4) ప్రత్యూష్

**63.** మానవ మెదడులో ఏ భాగం ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది?

1) థలామస్ 2) పీనియల్ దేహం 3) మెడుల్లా అబ్లాంగేటా 4) హైపోథలామస్

**64.** ఆహారంలో అయోడిన్ లోపం వల్ల కలిగే వ్యాధి?

1) ఆగ్జాప్తాల్మిక్ గాయిటర్ 2) సరళ గాయిటర్ 3) హైపోథైరాయిడిజమ్ 4) మిక్సోడిమా

**65.** విటమిన్ - B12 లోపంతో కలిగే వ్యాధి?

1) మెగాలో బ్లాస్టిక్ ఎనీమియా 2) మాక్రోసైటిక్ ఎనీమియా

3) పెరినీషియస్ ఎనీమియా 4) పోషకాహార ఎనీమియా

**66.** కిందివాటిలో కార్బన్ రూపాంతరం కానిది?

1) వజ్రం 2) గ్రాఫైట్ 3) బాక్సైట్ 4) బొగ్గు

**67.** ఇనుము తుప్పు పట్టకుండా ఉండటానికి దానిపై జింక్‌పూత పూయడాన్ని ఏమంటారు?

1) గాల్వనైజేషన్ 2) ఎలక్ట్రోప్లేటింగ్ 3) జింక్ కోటింగ్ 4) రస్ట్ ప్రివెంటింగ్

**68.** క్యోటో ప్రోటోకాల్ ఒప్పందం దేనికి సంబంధించింది?

1) పర్యావరణ మార్పులు 2) వాతావరణ మార్పులు

3) ఓజోన్ క్షీణత 4) జీవవైవిధ్య మార్పులు

**69.** జాతీయ వన్యప్రాణి సంరక్షణ చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1970 2) 1971 3) 1972 4) 1973

**70.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) శబ్ద కాలుష్యాన్ని డెసిబుల్స్‌లలో కొలుస్తారు. అయితే గరిష్ఠంగా 120 డెసిబుల్స్ ఉంటుంది.

బి) ఆసుపత్రుల వద్ద ధ్వని కాలుష్య పరిధి 30 - 40 డెసిబుల్స్

1) ఎ సరైంది 2) బి సరైంది 3) ఎ, బి సరైనవి 4) ఏదీకాదు

**71.** 1992 ధరిత్రీ సదస్సులో ఎజెండా - 21 గురించి చర్చించారు. ఇది దేనికి సంబంధించింది?

1) పర్యావరణాభివృద్ధి 2) సుస్థిరాభివృద్ధి 3) మానవాభివృద్ధి 4) ఆర్థికాభివృద్ధి

**72.** 2019 నాటికి ఆంధ్రప్రదేశ్ ఎన్ని సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించింది?

1) 17 2) 15 3) 13 4) 11

**73.** 2015 సెప్టెంబరు 25 - 27 మధ్య యూఎన్‌వో న్యూయార్క్ సాధారణ సభలో ఏ లక్ష్యాలను ప్రకటించి తీర్మానించారు?

1) మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్ 2) పర్యావరణాభివృద్ధి లక్ష్యాలు

3) సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 4) మానవాభివృద్ధి లక్ష్యాలు



www.eenadupratibha.net

**74.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) సుస్థిరాభివృద్ధి ద్వారా అంతర్జాతీయ శాంతి, న్యాయం, బలమైన వ్యవస్థల స్థాపన

బి) సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన, వాతావరణ మార్పులపై చర్యలు

1) ఎ సరైంది  2) బి సరైంది

3) ఎ, బి రెండూ సరైనవి కావు  4) ఎ, బి రెండూ సరైనవి

## పార్ట్ - బి

**75.** అంతర్జాతీయ సౌరకూటమి వ్యవస్థాపక సదస్సు 2022 నాటికి ఎన్ని గిగావాట్ల సౌర విద్యుత్‌ను లక్ష్యంగా ప్రకటించింది?

1) 100  2) 150  3) 175  4) 200

**76.** ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు దోహదపడిన ప్రధాన అంశం?

1) శ్రీబాగ్ ఒప్పందం  2) పెద్దమనుషుల ఒప్పందం

3) ఫజల్ అలీ కమిషన్  4) సర్కారియా కమిషన్

**77.** భారతదేశాన్ని వదిలి వెళ్లిన చివరి ఐరోపా దేశం?

1) ఇంగ్లండ్  2) ఫ్రాన్స్  3) డెన్మార్క్  4) పోర్చుగల్

**78.** నానాఘాట్ శాసనాన్ని వేయించినవారు?

1) దేవీ నాగానిక  2) గౌతమీ బాలశ్రీ  3) యశోధర  4) రెండో శాతకర్ణి

**79.** 'నవరత్నాలు' అనే కవులను పోషించినవారు?

1) సముద్రగుప్తుడు  2) రెండో చంద్రగుప్తుడు  3) లక్ష్మణసేనుడు  4) కుమారగుప్తుడు

**80.** హర్షుడి ఆస్థానానికి వచ్చిన చైనా యాత్రికుడు?

1) హుయాన్‌త్సాంగ్  2) ఇత్సింగ్  3) ఫాహియాన్  4) మెగస్తనీస్

**81.** చీరాల - పేరాల ఉద్యమాన్ని నడిపినవారు?

1) పర్వతనేని వీరయ్య చౌదరి  2) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

3) కన్నెగంటి హనుమంతు  4) ఎవరూ కాదు

**82.** తొలి తెలుగు సాంఘిక నవలను రాసినవారు?

1) కందుకూరి రుద్రకవి  2) గురజాడ అప్పారావు

3) తిలక్  4) కందుకూరి వీరేశలింగం

**83.** ఇంగ్లండ్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడు ఎవరు?

1) ఫిరోజ్ షా మెహతా  2) దాదాభాయ్ నౌరోజీ

3) సుభాష్ చంద్రబోస్  4) బ్రాడ్‌లా

**84.** 'సుభాలు' అనే రాష్ట్రాలను ఏర్పాటు చేసిన పాలకుడు?

1) షేర్షా  2) అక్బర్

3) హుమయూన్  4) ఇల్‌టుట్ మిష్

**85.** బొబ్బిలి యుద్ధం ఎప్పుడు జరిగింది?

1) 1775  2) 1764  3) 1794  4) 1757

www.eenadupratibha.net

**86.** రాజ్యాంగ రచనకు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అధ్యక్షతన రాజ్యాంగ ముసాయిదా కమిటీని రాజ్యాంగ పరిషత్ ఎప్పుడు ఏర్పాటు చేసింది?

1) 1947 ఆగస్టు 29
2) 1947 ఆగస్టు 15
3) 1947 అక్టోబరు 2
4) 1947 నవంబరు 26

**87.** 1946 డిసెంబరు 13న జరిగిన రాజ్యాంగ పరిషత్ సమావేశంలో 'చారిత్రక లక్ష్యాలు, ఆశయాల తీర్మానం' (ఉద్దేశాల తీర్మానం)ను ఎవరు ప్రవేశపెట్టారు?

1) డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్
2) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
3) కె.ఎం.మున్షీ
4) జవహర్‌లాల్ నెహ్రూ

**88.** రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో భారతదేశాన్ని ఏ విధంగా పేర్కొన్నారు?

1) రాష్ట్రాల సముదాయం
2) రాష్ట్రాల కలయిక
3) రాష్ట్రాల ఒడంబడిక
4) రాష్ట్రాల కేంద్రం

**89.** ఇతర దేశాల్లో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు 'ద్వంద్వ పౌరసత్వాన్ని' కల్పించాలని సిఫార్సు చేసిన కమిషన్?

1) జె.ఎస్.వర్మ కమిషన్
2) రంగనాథ్ మిశ్రా కమిషన్
3) ఎల్.ఎం.సింఘ్వీ కమిషన్
4) ఎ.ఎస్.ఆనంద్ కమిషన్

**90.** రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 అమలు కోసం భారత ప్రభుత్వం 'అస్పృశ్యత నేర నిషేధ చట్టాన్ని' ఎప్పుడు రూపొందించింది?

1) 1971
2) 1976
3) 1978
4) 1982

**91.** రాష్ట్రపతిని ఎన్నుకునే ఎలక్టోరల్ కాలేజీలో ఓటర్లుగా ఉండేవారు?

1) పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులు
2) శాసన సభలకు ఎన్నికైన సభ్యులు
3) 1, 2
4) పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల మొత్తం సభ్యులు

**92.** రాజ్యసభ సభ్యత్వంతో ప్రధాని పదవిని నిర్వహించిన వారిలో లేనివారు?

1) ఇందిరా గాంధీ
2) హెచ్.డి.దేవెగౌడ
3) చరణ్‌సింగ్
4) ఐ.కె.గుజ్రాల్

**93.** కిందివాటిలో రాజ్యసభలో 11 మంది సభ్యులు లేని రాష్ట్రం?

1) ఆంధ్రప్రదేశ్
2) మధ్యప్రదేశ్
3) గుజరాత్
4) కర్ణాటక

**94.** ఇందిరా గాంధీ కాలంలో మనదేశ లోక్‌సభకు తొలి మధ్యంతర ఎన్నికలు ఎప్పుడు జరిగాయి?

1) 1969
2) 1971
3) 1975
4) 1977

**95.** 1773 రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం మనదేశంలో తొలి సుప్రీంకోర్టును 1774లో ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) కోల్‌కతా
2) న్యూదిల్లీ
3) మద్రాస్
4) బాంబే

**96.** పంచవర్ష ప్రణాళికలను ప్రవేశపెట్టినవారు?

1) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
2) ఎం.న్. రాయ్
3) సుభాష్ చంద్ర బోస్
4) జవహర్‌లాల్ నెహ్రూ

**97.** భారీ పరిశ్రమలకు పునాది వేసిన ప్రణాళిక?

1) 2వ
2) 4వ
3) 5వ
4) 8వ

www.eenadupratibha.net

**98.** ప్రణాళికా సంఘం స్థానంలో ఏర్పాటు చేసిన సంస్థ?

1) రీతి ఆయోగ్ 2) నీతి ఆయోగ్ 3) భారత్ ఆయోగ్ 4) అన్నీ

**99.** రాష్ట్రానికి 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో కేటాయించిన నిధులు మొత్తం? (కోట్లలో)

1) రూ. 3,32,852 2) రూ. 3,42,552 3) రూ. 3,42,842 4) రూ. 4,32,452

**100.** గ్రాస్ నేషనల్ ఇన్‌కమ్ అంటే?

1) స్వదేశీ ఆదాయం 2) విదేశీ ఆదాయం

3) నికర దేశీయ ఆదాయం 4) స్వదేశీ, విదేశీ ఆదాయం

**101.** 2018 - 19 నాటికి ఆంధ్రప్రదేశ్ తలసరి ఆదాయం (స్థిర ధరల్లో)

1) రూ. 1,17,261 2) రూ. 1,27,621

3) రూ. 1,37,261 4) రూ. 1,07,621

**102.** రాష్ట్రానికి అత్యధికంగా రాబడిని ఇచ్చే పన్ను?

1) రాష్ట్ర ఎక్సైజ్ 2) స్టాంపులు, రిజిస్ట్రేషన్లు

3) అమ్మకపు పన్ను 4) జీఎస్‌టీ

**103.** నవ్యాంధ్రప్రదేశ్‌లో 2019 జూన్ నాటికి మొత్తం తెల్ల రేషన్ కార్డుల సంఖ్య? (లక్షల్లో)

1) 157.38 2) 137.68 3) 147.58 4) 127.48

**104.** ప్రకృతి వ్యవసాయంపై రాష్ట్రంలోని ఎన్ని గ్రామపంచాయతీల్లో శిక్షణ ఇచ్చారు?

1) 2015 2) 3115 3) 3015 4) 3215

**105.** 2019 - 20 రాష్ట్ర బడ్జెట్‌లో వైఎస్సార్ రైతు భరోసా పథకానికి కేటాయించిన మొత్తం? (కోట్లలో)

1) రూ. 8750 2) రూ. 9750 3) రూ. 7850 4) రూ. 7950

**106.** చాతుర్వర్ణ వ్యవస్థలో ద్విజులు కానివారు?

1) బ్రాహ్మణులు 2) క్షత్రియులు 3) వైశ్యులు 4) శూద్రులు

**107.** సమాజాన్ని ముందుకు కొనసాగించడం, నూతన వ్యక్తులను సమాజంలో భాగస్వామ్యం చేయడం అనే ధర్మం ఏ వర్ణాశ్రమంలో ఉంది?

1) గృహస్థం 2) బ్రహ్మచర్యం 3) సన్యాసం 4) వానప్రస్థం

**108.** వంశానుక్రమ నియమాల్లో తల్లి తరపు బంధువులను వదిలి, తండ్రి తరపు బంధువులతో మాత్రమే సంబంధాన్ని కలిగి ఉండే వంశానుక్రమం?

1) మాతృ వంశానుక్రమం 2) పితృ వంశానుక్రమం

3) ద్వంద్వ వంశానుక్రమం 4) ఏదీకాదు

**109.** 'దారిద్ర్యానికి కారణం అధిక జనాభా' అని పేర్కొన్నవారు?

1) మాల్థస్ 2) జాన్ గ్రాంట్ 3) విలియం పెట్టీ 4) గాడ్విన్

**110.** భారతదేశంలోని గిరిజన తెగల భౌగోళిక విస్తరణ గురించి అధ్యయనం చేసిన మొదటి మానవ శాస్త్రవేత్త గుహ దేశంలో గిరిజన తెగల భౌగోళిక విస్తరణ మండలాలను ఏ విధంగా వర్గీకరించారు?

1) ఉత్తర, ఈశాన్య మండలం 2) కేంద్రీయ లేదా మధ్య మండలం

3) దక్షిణ మండలం 4) పైవన్నీ

**111.** సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1998 2) 1999 3) 2000 4) 2001

**112.** భారత రాజ్యాంగంలోని ఏ అధికరణ ప్రకారం పంచాయతీల్లో మహిళలకు 1/3వ వంతు స్థానాలు రిజర్వు చేయాలి?

1) అధికరణ 243(D) 2) అధికరణ 243(E) 3) అధికరణ 243(J) 4) అధికరణ 243(V)

**113.** ప్రస్తుతం అధికారికంగా గుర్తించిన మతపరమైన మైనారిటీలు?

1) 5 2) 6 3) 7 4) 8

**114.** కింది చట్టాలకు సంబంధించి సరికానిది?

1) పౌరహక్కుల పరిరక్షణ చట్టం - 2006

2) ఎస్సీ, ఎస్టీ అకృత్యాల నిషేధ చట్టం - 1989

3) షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ చట్టం - 1996

4) గిరిజన సంప్రదాయ హక్కుల పరిరక్షణ చట్టం - 2008

**115.** 'అంటరానితనం నిషేధం' గురించి తెలిపే భారత రాజ్యాంగ ప్రకరణ?

1) ప్రకరణ 14 2) ప్రకరణ 15 3) ప్రకరణ 16 4) ప్రకరణ 17

**116.** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం ఇచ్చిన విభజన హామీల్లో భాగంగా కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఎక్కడ స్థాపించారు?

1) విశాఖపట్నం 2) తిరుపతి 3) అనంతపురం 4) కాకినాడ

**117.** 2015 నివేదికతో పోలిస్తే 2017 నాటికి దేశవ్యాప్తంగా పెరిగిన అటవీ విస్తీర్ణం? (చ.కి.మీ.లలో)

1) 7778 2) 8767 3) 6778 4) 5775

**118.** 2015 - 16 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కమతాల సంఖ్య?

1) 85.24 లక్షలు 2) 76.21 లక్షలు 3) 92.13 లక్షలు 4) 102 లక్షలు

**119.** ఆంధ్రప్రదేశ్‌లో 2018 - 19 నాటికి తలసరి విద్యుత్ వినియోగం ఎన్ని యూనిట్లకు చేరింది?

1) 1030 2) 1147 3) 990 4) 1260

**120.** కిందివాటిలో విస్తీర్ణపరంగా పెద్ద రాష్ట్రాలను వరుసక్రమంలో అమర్చండి.

ఎ) ఉత్తర్ ప్రదేశ్ బి) రాజస్థాన్ సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

1) బి, డి, సి, ఎ 2) బి, సి, ఎ, డి 3) సి, బి, డి, ఎ 4) బి, సి, డి, ఎ

**121.** కింది ఏ రాష్ట్రం ద్వారా కర్కటరేఖ పయనించదు?

1) రాజస్థాన్ 2) ఝార్ఖండ్ 3) త్రిపుర 4) ఒడిశా

**122.** 974 కి.మీ. పొడవైన తీరరేఖ గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిఫైడ్ చేసిన ఓడరేవుల సంఖ్య?

1) 14 2) 12 3) 6 4) 8

**123.** 2018 - 19లో ఆంధ్రప్రదేశ్‌లో నికర సాగునీటి వసతి విస్తీర్ణం ఎంత? (లక్షల హెక్టార్లలో)

1) 18 2) 24 3) 28 4) 36

**124.** పోలవరం బహుళార్థసాధక పథకంలో భాగంగా ఎన్ని మెగావాట్ల విద్యుదుత్పత్తికి దేవీపట్నం వద్ద పోలవరం జలవిద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు?

1) 850 2) 960 3) 1050 4) 550

**125.** భారతదేశంలో అత్యధికంగా విస్తరించిన అరణ్యాలు?

1) ఉష్ణమండల ఆకురాల్చు అడవులు 2) సతతహరిత అరణ్యాలు

3) టైడల్ అడవులు 4) పర్వతీయ అడవులు

**126.** రాష్ట్ర విభజన అంశాల పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?

1) ముఖ్యమంత్రి 2) ప్రధాన కార్యదర్శి 3) కార్యదర్శి 4) హోంశాఖ కార్యదర్శి

**127.** ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన భవనాలను ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ తెలంగాణకు కేటాయించారు. దీన్ని విభజన చట్టం ఏ సెక్షన్‌లో పొందుపరిచారు?

1) సెక్షన్ 5 2) సెక్షన్ 7 3) సెక్షన్ 8 4) సెక్షన్ 9

**128.** ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతంలో ఉన్నత న్యాయస్థానాన్ని ఏర్పాటుచేశారు?

1) విజయవాడ 2) వెలగపూడి 3) మంగళగిరి 4) నేలపాడు

**129.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని పార్లమెంట్ ఎప్పుడు ఆమోదించింది?

1) 2013 జులై 2) 2014 జనవరి 3) 2014 ఫిబ్రవరి 4) 2014 మార్చి

**130.** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సామాజిక బీమా పథకాలు, నిధుల వివరాలను ఏ షెడ్యూల్‌లో పొందుపరిచారు?

1) 6వ 2) 7వ 3) 8వ 4) 10వ

**131.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019 - 20 సంవత్సరానికి అమరావతి రాజధానికి ఎంత మొత్తాన్ని కేటాయించింది?

1) రూ. 500 కోట్లు 2) రూ. 1000 కోట్లు

3) రూ. 1500 కోట్లు 4) రూ. 2000 కోట్లు

**132.** రాష్ట్ర విపత్తు సహాయ నిధులను విభజన చట్టం ప్రకారం ఏ నిష్పత్తిలో పంపిణీ చేయాలి?

1) జనాభా నిష్పత్తి 2) నష్టం ఆధారంగా

3) ప్రాంత వైశాల్య నిష్పత్తి 4) వినియోగ నిష్పత్తి

**133.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆర్. కె. జైన్

బి) కృష్ణానది నిర్వహణ మండలి ఛైర్మన్ ఆర్. కె. గుప్తా

1) ఎ సరైంది 2) బి సరైంది

3) ఎ సరైంది, బి సరైంది కాదు 4) ఎ, బి రెండూ సరైనవే

**134.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామ/వార్డు వాలంటీర్ల వ్యవస్థ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2019 జులై 1 2) 2019 జులై 15

3) 2019 ఆగస్టు 1 4) 2019 ఆగస్టు 15

**135.** గ్రామ/వార్డు సచివాలయాల వ్యవస్థకు సంబంధించి సరైంది?

1) ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం.

2) ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలందించే అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను ఒకేచోట అందుబాటులో ఉంచడం.

3) ప్రజా సమస్యలను పరిష్కరించి, నిర్దేశిత గడువులోగా పౌరసేవలు అందించడం.

4) పైవన్నీ

**136.** రాష్ట్రంలో మొత్తం ఎన్ని గ్రామ పంచాయితీలు ఉన్నాయి?

1) 11,065 2) 12,065 3) 13,065 4) 14,065

**137.** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి తన తొలి సంతకాన్ని ఏ పథకానికి సంబంధించిన ఫైల్‌పై చేశారు?

1) వైఎస్ఆర్ రైతు భరోసా 2) వైఎస్ఆర్ పెన్షన్ కానుక

3) వైఎస్ఆర్ చేయూత 4) వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ

**138.** వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద వృద్ధాప్య పెన్షన్ పొందాలంటే కనీస వయసు ఎంత దాటాలి?

1) 45 ఏళ్లపైన 2) 55 ఏళ్లపైన 3) 60 ఏళ్లపైన 4) 65 ఏళ్లపైన

**139.** వైఎస్ఆర్ కల్యాణ కానుక పథకం ఎవరికి ఆర్థిక సహాయాన్ని అందించడానికి ఉద్దేశించింది?

1) షెడ్యూల్డ్ కులాల వధువులు

2) షెడ్యూల్డ్ తెగల వధువులు

3) వెనుకబడిన తరగతులు, మైనార్టీ వర్గానికి చెందిన వధువులు

4) పై అందరికీ

**140.** వైఎస్ఆర్ బీమా పథకం కింద ప్రమాద మరణానికి ఇచ్చే ప్రయోజనం ఎంత?

1) రూ. 1,00,000 2) రూ. 2,50,000 3) రూ. 5,00,000 4) రూ. 7,00,000

**141.** ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (దుకాణాల ద్వారా విక్రయించేందుకు లైసెన్స్ మంజూరు, లైసెన్స్ నిబంధనలు) నియమాలను ఎప్పుడు రూపొందించారు?

1) 2010 2) 2011 3) 2012 4) 2013

**142.** ప్రభుత్వంలో జవాబుదారీతనం, పారదర్శకతలో సమూల మార్పులు తీసుకురావడానికి ఎవరి ఆధ్వర్యంలో జ్యుడీషియల్ ప్రివ్యూ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు?

1) హైకోర్టు న్యాయమూర్తి 2) హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3) సుప్రీంకోర్టు న్యాయమూర్తి 4) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**143.** రాష్ట్రంలోని పరిశ్రమలు, ఫ్యాక్టరీలలో స్థానిక యువతకు ఎంత శాతం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో 'ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు/ఫ్యాక్టరీల్లో స్థానికులకు ఉపాధి కల్పన చట్టం - 2019'ని తీసుకువచ్చారు?

1) 45% 2) 55% 3) 65% 4) 75%

**144.** మహిళా సాధికారతలో భాగంగా జీవనోపాధి యూనిట్ల ఏర్పాటులో కీలకపాత్ర పోషిస్తున్న అంశాలేవి?

1) స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజి

2) స్త్రీ నిధి, ముద్రా రుణాలు, స్వయం సహాయక బృందాల కార్పస్

3) కాపు కార్పొరేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రుణాలు

4) పైవన్నీ

**145.** వచ్చే ఏడాది నుంచి నాలుగేళ్లలో 45 - 60 సంవత్సరాల వయసు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు వారికి సంబంధించిన కార్పొరేషన్ల ద్వారా దశలవారీగా వైఎస్ఆర్ చేయూత కింద ఎంత మొత్తాన్ని ఆర్థిక మద్దతుగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది?

1) రూ. 50,000 2) రూ. 60,000 3) రూ. 70,000 4) రూ. 75,000

**146.** ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్‌ను ఎప్పుడు స్థాపించారు?

1) 1974 2) 1975 3) 1976 4) 1977

**147.** వెనుకబడిన తరగతులకు చెందిన కులాలకు సంబంధించి ప్రస్తుతం రాష్ట్రంలో 29 ప్రత్యేక కార్పొరేషన్లు ఉన్నాయి. వీటికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన బీసీ కులాలకు ఎన్ని కార్పొరేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది?

1) 90 2) 100 3) 110 4) 120

**148.** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాలకు 2019 - 20 బడ్జెట్‌లో వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథక కేటాయింపులకు సంబంధించి సరైంది?

1) 6,32,254 గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు రూ. 1148 కోట్లు కేటాయించారు.

2) 1,66,727 పట్టణ స్వయం సహాయక సంఘాలకు రూ. 648 కోట్లు కేటాయించారు.

3) రెండూ సరైనవే

4) ఏదీకాదు

**149.** ప్రస్తుతం సగటున ప్రతి స్వయం సహాయక బృందానికి బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 3 లక్షల రుణాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వం బ్యాంకు లింకేజీ కార్యకలాపాలను పెంచి ఈ బృందాల సభ్యులకు పంపిణీచేసే రుణాన్ని ఎంతకు పెంచాలని ప్రతిపాదించింది?

1) రూ. 5 లక్షలు 2) రూ. 7 లక్షలు 3) రూ. 9 లక్షలు 4) రూ. 10 లక్షలు

**150.** రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఏ పేరుతో స్వయం సహాయక బృందాల ద్వారా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయాలని మెప్మా యోచిస్తోంది?

1) స్త్రీ నిధి క్యాంటీన్లు 2) మహిళా క్యాంటీన్లు

3) స్వశక్తి క్యాంటీన్లు 4) స్వధార క్యాంటీన్లు

**సమాధానాలు**

1-1; 2-1; 3-1; 4-3; 5-3; 6-4; 7-2; 8-4; 9-2; 10-2; 11-1; 12-2; 13-1; 14-4; 15-1; 16-4; 17-2; 18-4; 19-4; 20-4; 21-2; 22-3; 23-2; 24-4; 25-4; 26-2; 27-2; 28-2; 29-3; 30-1; 31-1; 32-2; 33-2; 34-3; 35-2; 36-2; 37-1; 38-1; 39-4; 40-2; 41-4; 42-3; 43-2; 44-3; 45-3; 46-4; 47-3; 48-3; 49-2; 50-1; 51-2; 52-2; 53-3; 54-4; 55-1; 56-1; 57-3; 58-3; 59-2; 60-4; 61-1; 62-2; 63-4; 64-2; 65-3; 66-3; 67-1; 68-2; 69-3; 70-3; 71-2; 72-3; 73-3; 74-4; 75-3; 76-2; 77-4; 78-1; 79-2; 80-1; 81-2; 82-4; 83-2; 84-2; 85-4; 86-1; 87-4; 88-1; 89-3; 90-2; 91-3; 92-3; 93-4; 94-2; 95-1; 96-4; 97-1; 98-2; 99-3; 100-4; 101-1; 102-3; 103-2; 104-3; 105-1; 106-4; 107-1; 108-2; 109-1; 110-4; 111-1; 112-1; 113-2; 114-4; 115-4; 116-3; 117-3; 118-1; 119-2; 120-4; 121-4; 122-1; 123-3; 124-2; 125-1; 126-2; 127-3; 128-4; 129-3; 130-2; 131-1; 132-3; 133-4; 134-4; 135-4; 136-3; 137-2; 138-3; 139-4; 140-3; 141-3; 142-1; 143-4; 144-4; 145-4; 146-1; 147-3; 148-3; 149-4; 150-3.

**(ఈ మోడల్ పేపర్‌ను సబ్జెక్ట్ నిపుణుల బృందం రూపొందించింది.)**

www.eenadupratibha.net